విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
ఆదివారం 23 మార్చి 2025 8 పేజీలు

బెల్టు తీసేదెప్పుడో ?

సీఎం ఆదేశాలు బేఖాతారు

మామూలు మత్తులో అధికారులు

విశాలాంధ్ర - గుడిపాల :

మండల పరిధిలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల ప్రతి గ్రామానికి రెండు మూడు షాపులు నిర్వహిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ నిర్వాహకులు అక్రమ లాభార్జన 50- 100 పొందుతున్నారు, బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపట్టాలని బెల్ట్ షాప్ పెడితే బెల్ట్ తీస్తా అని సాక్షాత్తు ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఉదయం నుండి రాత్రి వరకు బెల్ట్ షాప్ లో నందు రెట్టింపు జోష్‌తో వ్యాపారాలు జరుగుతున్నాయి బెల్ట్ షాపులను కట్టడి చేయవలసిన ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో మునుగుతున్నారు, బెల్ట్ షాప్ నిర్వహకులు అధిక మొత్తంలో మందుల ను కొని వాటితో పాటు నాసిరకం కర్ణాటక రాష్ట్రం మందులను కూడా విక్రయిస్తూ అక్రమ లాభార్జన పొందుతున్నారు, కట్టడి చేయవలసిన ఎక్సైజ్ శాఖ మాత్రం నామ మాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ చేతులు దులుపు కుంటూ ఇరు వైపులా మామూలు పొందుతున్నట్లు సమాచారం, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

జిల్లాలో 12 మంది ఎస్సైలు బదిలీ

విశాలాంధ్ర -చిత్తూరు:

జిల్లాలో 12 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మణికంత చందోల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఏఎస్ఎల్ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ ను బదిలీ చేయగా, తాజాగా 12 మంది ఎస్సైలను బదిలీ చేశారు. వి ఆర్ లో ఉన్న ఎర్ర స్వామి ని చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు, పి వెంకటనారాయణను చిత్తూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. చిత్తూరు టూ టౌన్‌లో ఉన్న ప్రసాద్ ను బంగారు పాళ్యానికి, వి ఆర్ లో ఉన్న తులసన్నను చిత్తూరు సిసిఎస్ కు, పలమనేరు లో ఉన్న సహదేవిని చిత్తూరు పిసిఆర్ కు, వి ఆర్ లో ఉన్న రామచంద్రయ్యను పెనుమూరుకు, విజయ్ నాయక్‌ను నగిరికి, వెంకటనారాయణ ఎన్ఆర్‌పేటకు, రంగను విజయపు రానికి, బలరామయ్య డిటిసి చిత్తూరుకు, వెంకటరమణ ను పుంగనూరుకు, ధనుంజయ రెడ్డిని పెద్దపంజానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఉంటే భూమిలో.... లేదంటే జైలులో...

- పేదలకు అండగా సిపిఐ
- అర్హులకు ఇంటి స్థలం పంపిణీ చేయాలి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు హెచ్చరిక

పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేసేవరకు పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు డిమాండ్ చేశారు. కణమంబేడు దళితులు ఇంటి స్థలాలు కోసం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరానికి శనివారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, రాష్ట్ర విద్యార్థి సంఘ నాయకుడు శివారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ,ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షల కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

- వార్త మెయిన్ పేజీలో

యువత డ్రగ్స్ బారిన పడొద్దు

- కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలి
- డ్రగ్స్ నియంత్రణ కు ప్రణాళిక సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : దేశ భవిష్యత్తు కు అవసరమైన యువత డ్రగ్స్ బారిన పడకుండా సంబంధిత శాఖలన్నీ సమన్వయం తో సమర్థ వంతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ మణికంత చందోలు తో కలిసి నార్కోటిక్ కమిటీ సమావేశం రెవిన్యూ, విద్యాశాఖ, ఆర్టీసీ, సంబంధిత శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.దేశ భవిష్యత్తుకు అవసరమైన యువత ను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఇందుకు పోలీసు, రెవెన్యూ,విద్యా,ఆర్ టిసి సంబంధిత శాఖలు సమన్వ యంతో పని చేయాలని ఆదేశించారు.ఆర్డీఓలు,డి ఎస్ పి లు సంయుక్తంగా

2

మధ్యాహ్నం వరకే ప్రజావేదిక

ఎండల తీవ్రత కారణంగా

ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

- వార్త 2వ పేజీలో

డ్రగ్స్ బారిన పడొద్దు

(మొదటి పేజీ తరువాయి) వారి పరిధిలో గల అన్ని ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కాలేజీలు, కళాశాలలో యువత మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా ఎదుర్కొనే చట్ట పరమైన అనేక సమస్య ల గురించి వివరించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణకు పని చేసే స్వచ్ఛంద సంస్థలను కూడా ఇందులో భాగ స్వామ్యం చేయాలన్నారు. గతంలో ర్యాగింగ్ ను నియంత్రించేందుకు యాంటీ ర్యాగింగ్ కమిటీలు కళాశాలలో పనిచేసేవని ఆ విధంగానే యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు కావాలని ఆదేశించారు.మండల స్థాయిలో ఎంఈఓ లు,పోలీస్ శాఖ సమన్వ యంతో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ప్రధానంగా హైస్కూల్ విద్యనభ్యసించి విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన పెంచాల న్నారు.విద్యా సంవత్సరం ఏప్రిల్ లో ముగుస్తున్నప్పటికీ హై స్కూల్స్ లో చదివే విద్యార్థు ల్లో ఉత్సాహంగా ఉన్న విద్యార్థులతో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.చదువు కునే విద్యార్థులు ఇంటి లో కంటే ఎక్కువ సమయం హైస్కూల్స్, జూనియర్ కాలేజీలు కళాశాలలోనే ఉంటారని విద్యార్థుల ప్రవర్తన వారి నడవడిక పై కళాశాలల యాజమాన్యాలు కూడా నిశితంగాపరిశీలించా లన్నారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు మానసిక వైద్య నిపుణుడు ను ఏర్పాటు చేయాలన్నారు.చిత్తూరు జిల్లా కు సరిహద్దు గా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉండడంతో ఇతర రాష్ట్రాల నుండి డ్రగ్స్ జిల్లాకు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ అధికారులు చెన్నై, బెంగళూరు నుండి వచ్చే ఆర్ టీ సి బస్సుల్లో తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు.మత్తు పదార్థాలకు బానిసై లేదా వాటిని సరఫరా చేస్తున్నట్లు ఎటువంటి సమాచారం అయినా పోలీసు వారికి తెలపాలని దీనిని రహస్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖకు ప్రజలు సహకారం కూడా అవసరమని, చిన్న పిల్లలకు కూడా చాక్లెట్స్ రూపంలో మత్తు కు బానిసలను చేసే అవకాశం కలదని,తల్లిదండ్రులు ఈ విషయంలో ఎంతో జాగ్రత్త వహించాలన్నారు.డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కలదని లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు జిల్లా లో డ్రగ్స్ నియంత్రణకు రానున్న 45 రోజుల్లో జిల్లా యంత్రాంగం తో పోలీస్ శాఖ సంయుక్తం గా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్తామని తెలిపారు వేసవి సెలవులు రాక మునుపే హైస్కూల్ స్థాయిలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు,కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ లు ఏర్పాటు తప్పక చేయాలని, ఈ కమిటీలు చురుగ్గా వ్యవహరించడం ద్వారా ప్రధానంగా యువత డ్రగ్స్ బారి నుండి కాపాడు కునేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు.ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల వారు సామాజిక బాధ్యతగా ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.మందుల షాపుల్లో డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదనే విషయంలో సంబం ధిత శాఖ అధి కారులు తనిఖీలు నిర్వహించాలని,జిల్లా వ్యాప్తంగా ఈనెల 21న మందుల షాపుల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వారిచే దాడులు కూడా నిర్వహిం చడం జరిగిందని, మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు..మన చుట్టూ ఏమి జరిగినా మనకు సంబంధం లేదు అనుకోకుండా మీ చుట్టుపక్కల ఇందుకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అంది ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధారాణి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటరమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ,జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలమనేరు, కుప్పం, నగరి ఆర్డీఓ,డి ఎస్ పి లు పాల్గొన్నారు.

మధ్యాహ్నం వరకే ప్రజావేదిక

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్, రెవిన్యూ డివిజన్, మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల 24 వ తేదీ నుండి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా వున్న కారణంగా ప్రజల సౌకర్యార్థం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కలెక్టరేట్ తో పాటుగా డివిజన్, మండలాల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదికలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు ఈమార్పును గమనించి సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అందరు కలెక్టరేట్ నందు నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ఈ నెల మార్చి 24 వ తేది నుండి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పేదలను అభివృద్ధిపథంలోకి తీసుకొచ్చేందుకు పి4 విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారని ఆయన చెప్పారు. నలభైవ డివిజన్ వార్డు సచివాలయం ఆవరణలో శనివారం ఉదయం పి4 వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. వార్డులోని పేదల వివరాలు, ప్రభుత్వ పథకాల వివరానులను మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. పేదరిక నిర్మాలనే లక్ష్యంగా పి4 విధానానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పేదరిక నిర్మూలనలో ధనవంతులను భాగస్వామ్యం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని వీరికి ప్రజలంతా అండగా నిలబడాలని ఆయన కోరారు. వార్డు పరిధిలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఎన్డీఏ నాయకులు ఎస్కే బాబు, రాజా రెడ్డి, హరిశంకర్, రమణా రెడ్డి, సుబ్బారావు, రమణా రాయల్, బాలిశెట్టి కిషోర్, సుభాషిణి, సూర్యకుమారి, తోట జయంతి, ఆళ్వార్ మురళీ, మధు, మునస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

4.76 కోట్లు పలికిన ఇందిరప్రియదర్శిని మార్కెట్ : కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి నగర పాలక సంస్థకు సంబంధించిన ఇందిరాప్రియదర్శిని కూరగా యల మార్కెట్ కు నిర్వహించిన వేలంలో 4.76 కోట్ల రూపాయలతో మోహన్ బాబు దక్కించుకున్నారని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్స రానికి గాను 22 వ తేదీ ఉదయం 11 గంటలకు నగరపాలక సంస్థ కార్యాల యంలో కమిషనర్ సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఇందులో ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ ను జి. ఎన్. మోహన్ బాబు 4,76,00,000 రూపాయలకు, రామచంద్ర గుంట కట్ట మార్కెట్ ను పి. యస్.మునిరాజ బాబు 2,34,000 రూపాయలకు, జంతు వధశాలను పి.యస్.మునిరాజ బాబు 4,00,000 రూపాయలకు, గాంధీ రోడ్డు, తిలక్ రోడ్డు, మాస్క్ రోడ్డు వగైరా తిలక్ రోడ్డు మార్టినల యందు హరే రామ హరే కృష్ణ గుడి రోడ్డు ఇరు ప్రక్కల, కపిల్ తీర్థం జంక్షన్ యందు పార్కింగ్ స్థలములను బి.విష్ణు వర్ధన్ 33,00,030 రూపాయలకు, శ్రీనివాసం ఏరియా ఎదురుగా భారతీ బస్ స్టాండ్ పార్కింగ్ స్థలమును యం.కె.సురేష్ కుమార్ 10,40,000 రూపాయలకు, జి.ఎన్. మరియు జి.యస్.పార్కింగ్ స్థలమును యం.కృష్ణమూర్తి 3,35,599 రూపాయలకు పాడి హెచ్చు పాటదారులుగా నిలిచారు. కాగా వినాయక సాగర్ పార్కుకు ముగ్గురు డిపాజిట్ చెల్లించగా, ఒకే సీల్డ్ టెండర్ వచ్చింది. డబ్బులు చెల్లించి బహిరంగ వేలంలో ఎవ్వరూ పాల్గొననందున, సీల్డ్ టెండర్ లో సంవత్సరానికి 18 లక్షల రూపాయలు కోడ్ చేశారు. నగరపాలక సంస్థ నిర్ణయించిన అద్దె కంటే తక్కువ కావడంతో వాయిదా వేశారు. వినాయక సాగర్ పార్కులో "గేమ్ జోన్"ను, బొంతాలమ్మ గుడి వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సు రెండవ అంతస్తు హాలుకు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఇందిరా మైదానము) కు వేలంలో ఎవ్వరూ పాల్గొనలేదు. నగరపాలక సంస్థ నియమ నిబంధనల మేరకు కాంట్రాక్టర్లు నడుచుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య సూచించారు.

యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు యంత్రాలను వినియోగిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శనివారం ఉదయం ఒకటవ వార్డులోని తిరుమల రెడ్డి నగర్, గోదాదేవి మార్గం తదితర ప్రాంతాల్లో హెల్త్ , ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి నూతనంగా కొను గోలు చేసిన స్విపింగ్ యంత్రాలతో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు రెండు స్వీపింగ్ యంత్రాలు కొనుగోలు చేశామని అన్నారు. గ్యాస్ తో నడిచే మూడు ఆటోలను ఏజి అండ్ వి సంస్థ విరాళంగా ఇచ్చారని అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర ప్రాంతాల్లో స్వీపింగ్ యంత్రాల ద్వారా త్వరగా స్వీప్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి రోజూ ఇంటింటికీ చెత్త వాహనం వెళ్లేలా ప్రత్యేక అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కాలువల్లో, రోడ్లపైన చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త నిలిచిపోకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి మహాపాత్ర, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.రమణ, మధు, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు , శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

మార్చి 30న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉగాది ఆస్థానం

-మార్చి 27న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మార్చి 30న ఉగాది పర్వదినం సందర్భంగా ఆస్థానం జరుగనుంది.ఇందులో భాగంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు పంచాంగ శ్రవణం, ఉగాది ఆస్థానం జరుగనుంది.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంశ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో మార్చి 27వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. మార్చి 30న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామున సుప్రభా తంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి దర్శనానికి అనుమతిస్తారు.

పేదరిక నిర్మూలనకు పి4 విధానం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు పార్లమెంటు టీడీపీ ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన సర్వే పీ4 సర్వే అని ఆయన అన్నారు.శనివారం తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పంచాయితీ కార్యాలయ ఆవరణలో పీ4 సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దొడ్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం,జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో వున్న 20 శాతం మందిని గుర్తించి పేదరికాన్ని దూరం చేయడం లక్ష్యమని తెలిపారు .ఈ సర్వే కారణంగా ప్రభుత్వ పథకాల అమలుపై ఎటువంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు.స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అభివృద్ధి ప్రణాళికలను రూపొంది ంచాలని,సున్నా పేదరికమే లక్ష్యంగా ఉగాది నుంచి అమలు కానున్న పి4 కార్యక్రమం కోసం,సర్వే ద్వారా సమాజంలో అట్టడుగున ఉన్న అతి నిరుపేదల జాబితాలు తయారు చేయాలని చెప్పారు.వారికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందజేసేందుకు ఎన్ఆర్ఐలను, ఆర్థికంగా ఉన్నత వ్యక్తులను గుర్తించి,వారిని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.పి4 కార్యక్రమం,సర్వే ,అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన గురించి వివరించారు.సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు సాయం చేసేం దుకు ఉన్నతస్థాయి పారిశ్రామికవేత్తలు,ఆయా ప్రాంతాలకు చెందిన ఎన్నారైలు ముందుకు వస్తున్నారని.. వారందరినీ పీ4 విధానంలో ఒకే గొడుగు కిందికి తెస్తామని,వారందరి సహకారంతో ఆయా కుటుంబాలను అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారని చెప్పారు.

ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలో "ఇంజనీరింగ్ చర్చ గోష్టి (సింపోజియమ్స్)"

విశాలాంధ్ర -తిరుపతి : ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల యొక్క ఆరు విభాగాలలో విభాగల వారీగా సింపోజియమ్స్ నిర్వహించబడుతున్నవి అనీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇది మార్చి నెల నందు వరుసగా ట్రిపుల్-ఈ నందు "ఈ బ్లేజ్" పేరుతో 20, 21 తారీకులలో జరిగినది, సివిల్ నందు "క్రేడర్స్" పేరుతో 21, 22 తారీకులలో, ఈసీఈ విభాగం నందు "సిగ్మయడ్" పేరుతో 22, 23 తారీకులలో, మెకానికల్ విభాగం నందు "ఎం ఎక్స్ ప్లొర్" పేరుతో 24 , 25 తారీకులలో, కెమికల్ ఇంజనీరింగ్ నందు "కెమోస్పియర్" పేరుతో 26 , 27 తారీకులలో, కంప్యూటర్ సైన్స్ విభాగం నందు "సైనోసార్" పేరుతో 27, 28 వరకు జరిగనున్నవని ఆయన తెలియజేశారు.

ఫ్రూట్ కవర్ కట్టిన కాయ మార్కెట్ ధర కంటే రెట్టింపు ధరకు అమ్మవచ్చు

- మండల ఉద్యాన వన అధికారిణి సంతోషి కుమారి

విశాలాంధ్ర - సోమల : సోమల పుంగనూరు నియోజకవర్గంలో మామిడిలో టేబుల్ రకాలయిన బేనిషా,మల్లిక, రసాలు,పెద్ద నీలం,నీలం,ఖాదర్, హిమా యత్ పసంద్,కలర్ తోతాపురి రకాలకు ఫ్రూట్ కవర్స్ కట్టే సంప్రదాయాన్ని కాలానుగుణంగా మామిడి రైతులు అనుసరించాలని శుక్రవారం సోమల మండల ఉద్యాన అధికారిణి సంతోషి కుమారి తెలిపారు. ఫ్రూట్ కవర్స్ వాడటం వలన కాయ దశలో మామిడిని ఆశించే మంగు,టెంక పురుగు,ముడ్డి పుచ్చు పురుగు,పండు ఈగ,తెగుళ్ళు,ఎండ తీవ్రత మరియు వడగండ్ల వాన నుండి కాయలను కాపాడుకోవచ్చు.ఈ ఫ్రూట్ కవర్ కట్టిన కాయ ధర మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర లేదా రెట్టింపు ధరకు అమ్మవచ్చని తెలిపారు.ఫ్రూట్ కవర్స్ ను కాయ కోడి గుడ్డు పరిమాణంలో ఉన్నపుడు కట్టాలి.కట్టిన యాభై రోజుల తరువాత కాయలని కోయవలసి ఉంటుంది.ఈ విధంగా కవర్ కట్టిన కాయలు ఎక్కువ రోజులు పాడవకుండా నిల్వ కూడా ఉంటాయి.కాయ పరిమాణాన్ని బట్టి నాలుగు రకాల ఫ్రూట్ కవర్ సైజ్ లు అందుబాటులో ఉన్నాయని,ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడానికి ఉద్యాన శాఖ ద్వారా ఒక ఎకరాకు నాలుగు వేలరూపాయలు గరిష్టంగా 2.5 ఎకరాకు పది వేలు రూపాయలు రాయితీ కూడా ఇస్తుందనీ,ఆసక్తి గల సోమల మండలం రైతులు చౌడేపల్లి లోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఉద్యాన అధికారిణి తెలిపారు. కవర్లు 24 వతేది సోమవారం నుండి రైతు లకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

గాయపడ్డ వారిని పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర- చిత్తూరు: ఎస్ఆర్ పురం మండలంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చిత్తూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి శనివారం పరామర్శించారు శుక్రవారం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం మండలం యనమల మంద గ్రామస్తులు ఎస్ఆర్ పురం మండలం ఎస్ ఎస్ కొండలో అంత్యక్రియలకు హాజరయ్యారు. అంత్యక్రియలు చూసుకొనివీరంతా ట్రాక్టర్ లో స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా మార్గమధ్యంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో 30 మంది గాయపడ్డారు. వీరిని అంబులెన్స్ ద్వారా చిత్తూరు , ఎస్ఆర్ పురం ఆస్పత్రులకు తరలించారు. ఇందులో తీవ్రంగా గాయపడిన కొందరిని వేలూరు సిఎంసి ఇతర ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో గాయపడి చిత్తూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురని నారాయణస్వామి పరామర్శించి, మంచి వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. సందర్భంగా కొందరికి ఆయన ఆర్థిక సాయం అందజేశారు.

దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం

- ఎమ్మెల్యే బొజ్జలకు చిన్నకన్నలి వాసులు ఆనంద కృతజ్ఞతలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఏళ్ల తరబడి ఆఖరి మజిలీకి ఆ గ్రామస్తులు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు.. గత 40 సంవత్సరాలుగా తీరని సమస్యకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవతో సమస్యకు పరిష్కారం దొరకడంతో ఆ గ్రామస్తుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే బొజ్జలకు గ్రామస్తులు ఆనంద కృతజ్ఞతలు తెలియజేశారు. వివరాలలోకి వెళితే... తొట్టంబేడు మండలం, చిన్న కన్నలి గ్రామం నందు స్మశానానికి వెళ్ళు దారిని కొందరు కొన్ని సంవత్సరాలుగా ఆక్ర మించుకుని స్మశానానికి దారి లేకుండా చేయడం జరిగింది. ఈ సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి స్థానిక తహసిల్దార్ కి క్లస్టర్ ఇంచార్జి మునిరాజా నాయుడుకి వెంటనే ఈ స్మశానానికి దారి ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో శనివారం సర్పంచ్ గ్రామస్తుల ఆధ్వర్యంలో స్మశానానికి అధికారులు దారి ఏర్పాటు చేశారు. గత 40 సంవత్సరాలుగా అధికారు లకు, నాయకులకు మొరపెట్టుకు న్నా తమ సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవని, సమస్య తెలిపిన వెంటనే ఆక్రమణ దారుల చెర నుంచి స్మశానాన్ని విడిపించి, చిన్న కన్నలి గ్రామం నందు స్మశానంకు దారి కల్పించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డితోపాటు ఇతర నాయకులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్ : కోబాకు లక్ష్మణ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : యువగళం పాదయాత్రలో విద్యార్థులకు ఇచ్చిన మాటను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారని కోబాకు లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో విద్యార్థులకు నారా లోకేష్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తామని భరోసా ఇచ్చారని, ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా, జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చిన మంత్రి లోకేష్, ఇచ్చిన మాట ప్రకారం నిధులను విడుదల చేశారని కొనియాడారు. విద్యాశాఖలో వైసిపి పెట్టి వెళ్లిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.4271 కోట్లు అని, ఇవి విడతల వారీ చెల్లిస్తామని మాట ఇచ్చారని, ఇప్పటికే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.788 కోట్లు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం తాజాగా రూ.600 కోట్లు విడుదల చేసిందని, త్వరలో మరో రూ.400 కోట్లు విడుదల చేస్తామని మంత్రి ప్రకటించారని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వైసిపి పెట్టిన బకాయిలు ఆర్థిక భారంగా మారినా, చివరి రూపాయి వరకూ బకాయిలు చెల్లించడం, విద్యార్థులు, తల్లిదండ్రుల పై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయడమే చదువుకోవాలని విద్యార్థులకు మంత్రి భరోసా ఇచ్చారన్నారు. ఇప్పటికి రూ.1388 కోట్లు చెల్లించా రని, త్వరలోనే ఇంకో రూ.400 కోట్లు విడుదల విడతలవారీగా విడుదల చేస్తామని విద్యాశాఖ, ఐటి, మానవ వనరుల మంత్రివర్యులు నారా లోకేష్ తెలియజేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అప్పటి విద్య వ్యవస్థను ప్రశ్నిస్తూ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత పక్షాన నిలబడి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇన్నాళ్లకు మంత్రి లోకేష్ పాలనలో ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థ దేశంలోని అగ్రగామి స్థానంలో నిలుస్తుందని కోబాకు లక్ష్మణ్ తెలియజేశారు.

నీటి సంరక్షణ అందరి బాధ్యత :విజయానందరెడ్డి

విశాలాంధ్ర - చిత్తూరు: నీటిని వృధా చేయడం మన భవిష్యత్తును కోల్పోవడమేనని వైసిపి చిత్తూరు ఇంచార్జ్ విజయానందరెడ్డి తెలిపారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకుని శనివారం చిత్తూరు నగరంలోని కొంగారెడ్డి పల్లి వద్ద గల వైసిపి కార్యాలయం ప్రాంగణంలో పలు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విజయానందరెడ్డి మాట్లాడుతూ నీరు లేదు అంటే జీవి లేదనీ కనుక ప్రతి నీటి బొట్టును దాచుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం కూడా ప్రజలు నీటి ని ఆదా చేసే విధంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్రశేఖర్ , కేపీ శ్రీధర్ ,మనోహర్ రెడ్డి, శివా రెడ్డి , చంద్రయ్య నాయుడు,గుణ,జ్ఞానజగదీశ్ , అంజలీరెడ్డి , రాజేష్, చామంతి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య నివారణకు ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నగరంలోని 50 వార్డుల పరిధిలో ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తామని, ఇందుకు అవసరమైన పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో దుర్గా నగర్ కాలనీలో తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్ ఏర్పాటు చేసిన ఉచిత నీటి సరఫరా ట్యాంకర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నగరపాలక పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మొదటిసారి అసెంబ్లీలో మాట్లాడినప్పుడే చిత్తూరుకు నీటి సరఫరా చేసే అడవిపల్లి పైప్ లైన్ గురించి మాట్లాడానని.. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నీటి కేటాయింపులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పైప్ లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. త్వరలోనే ఈ విషయంపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేస్తామని చెప్పారు. వచ్చే వేసవి కల్లా ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్, తెదేపా సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్, అశోక్, చిట్టిబాబు, బిజెపి నాయకులు అట్లూరి శ్రీనివాసులు, వార్డు ఇన్చార్జులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శాప్ చైర్మన్ రవికి సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి : ఇటీవల అమరావతిలో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల మానసిక ఉల్లాసం కొరకు జరిగిన క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ముఖ్యమంత్రి, మరియు శాసనసభ స్పీకర్ గార్లచే మన్ననలు పొందిన శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడును శనివారం తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సన్మానించారు. క్రీడల నిర్వహణలో రవి నాయుడు చూపిన చొరవ ను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, నాయకులు రాజారెడ్డి, నైనార్ మహేష్,, బాబ్జి,తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- గూడూరు రూరల్ ఎస్.ఐ.మనోజ్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : ఆటో డ్రైవర్లు నిబంధనలను పాటించాలని , నిబంధనలను అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు అని గూడూరు రూరల్ ఎస్. ఐ.మనోజ్ కుమార్ పేర్కొన్నారు. శని వారంగూడూరు మండల పరిధిలోని పోటు పాలెం కూడలి వద్ద ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, అతివేగంగా వెళ్లకూడదని సూచించారు. ఓవర్టేక్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ యూనిఫామ్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

మహిళాభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం

- గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్

విశాలాంధ్ర – గూడూరు : మహిళాభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు.గూడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయ ఆవరణలో జరిగిన పొదుపు మహిళల ఆత్మీయ సమావేశంలో ఆయనతో పాటు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం తరువాత మహిళలకు సరైన గుర్తింపు వచ్చిందని, దివంగత టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ సీఎం అయ్యాక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని తెలిపారు. చంద్రబాబు పాలనలో డ్వాక్రా సంఘాలను ప్రారంభించి మహిళలను ఆర్థికంగా మహాశక్తిగా మార్చిన ఘనత ఒక్క టీడీపీకే దక్కుతుందన్నారు. మహిళలకు స్థానిక సంస్థల్లో చంద్రబాబు 50శాతం రిజర్వేషన్లు ఇచ్చి ముందుకు నడి పిం చిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

మార్చి 25న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగం

- మార్చి 24 అంకురార్పణ

విశాలాంధ్ర - చంద్రగిరి : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 25వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం మార్చి 24వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 18 నుంచి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా మార్చి 25న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామి వారికి అభిషేకం చేస్తారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 25న స్వర్ణపుష్పార్చన, నిత్య కల్యాణోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసినట్లు ఆలయం అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

- మయూరి శ్యామ్ యాదవ్

విశాలాంధ్ర - గూడూరు : అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు .శనివారం గూడూరు పట్టణం లోని గమళ్ళపాలెం ప్రాంతంలో ఉన్న ఓం సాయి రాం వృద్ధాశ్రమం నందు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో అన్న దానాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృకృథాన్ని అలవర్చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెూమ్ టేకర్ కల్యాణి , తదితరులు పాల్గొన్నారు.

పల్లికొండేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం 8,15,338 రూపాయలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన హుండీల లెక్కింపులో 8 లక్షల 15 వేల 338 రూపాయలు ఆదాయం వచ్చింది.నంది మండపం వద్ద ఆలయ కార్య నిర్వాహాధికారి లత ఆధ్వర్యంలో తిరుపతి డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీదారులు వణిరాజశయన పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది.ఉదయం 9 గంటల ప్రారంభమైన హుండీ లెక్కింపు మధ్యాహ్నం మూడు వరకు కొనసాగింది.హుండీలో భక్తులు సమర్పించుకున్న కానుకలను ఆలయ సిబ్బంది లెక్కించారు.ఈ నేపథ్యంలో హుండీల ద్వారా 7,52,706 రూపాయలు,నిత్య అన్నదానం హుండీ ద్వారా 62,632 రూపాయలు రాగా మొత్తం 8,15,338 రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చినట్లు ఈ సందర్భంగా ఆలయ ఈవో లత పేర్కొన్నారు.60 రోజులు గాను ఈ ఆదాయం వచ్చినట్లు ఆమె చెప్పారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో నాగలాపురం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రవి,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు - వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గుడిపాల : మండలంలోని చిత్తూరు చెన్నై జాతీయ రహదారి గట్రాళ్ల మిట్ట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాల మేరకు చెన్నై వైపు నుండి చిత్తూరు వైపుకు వెళుతున్న టయోటా కారు గుడిపాల నుండి చెన్నై వైపుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని మండలంలోని గట్రాళ్ల మిట్ట బస్టాప్ వద్ద కారు అతివేగం కారణంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న శేఖర్ సర్గొనేషన్ ఇద్దరు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా తలకు తీవ్రంగా గాయపడిన సర్గొనేషన్(58) మృతి చెందినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు ఈ సందర్భంగా సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు.

సత్యవేడులో సహజ వనరుల దోపిడీని ఆపించండి

- తహసిల్దార్‌కు ఏఐవైఎఫ్ నాయకుల వినతి

విశాలాంధ్ర- సత్యవేడు: మండలంలో యదేచ్ఛగా కొనసాగుతున్న సహజ వనరుల దోపిడిని నిర్మూలించాలని తహసిల్దార్‌కు ఏఐవైఎఫ్ నాయకులు విన్నవించారు.శనివారం ఏఐవైఎఫ్ నాయకులు మురళి ,నాగార్జున తదితరులు రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దారును కలిసి సహజ వనరుల దోపిడీని వివరించారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఇక్కడ సహజ వనరులు గ్రావెల్,కంకర వంటివి తమిళనాడుకు తరలిపోతుందన్నారు. తద్వారా కోట్లది రూపాయలు బడాబా బులు వెనకేసుకుంటున్నట్టు ఆయన ఆరోపించారు. సహజ వనరులు విచ్చలవిడిగా తరలిపోతుం డడం వల్ల భవిష్యత్తు తరాలు ఇబ్బందులు పడే అవకాశాలు ఉందన్నారు.మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలి అన్నారు. హరిజన,గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు స్మశాన వాటికకు రోడ్లు నిర్మించాలన్నారు.

మెగా సదరం క్యాంప్‌తో దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్సీ శ్రీకాంత్

విశాలాంధ్ర - కుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజక వర్గమైన కుప్పం నియోజక వర్గం లోని దివ్యాంగుల కొరకు మెగా సదరం క్యాంప్ ను నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం ఏరియా ఆసుపత్రి లో ఈ నెల 21,22 వ తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన మెగా సదరం క్యాంప్ నిర్వహణ లో భాగంగా రెండో రోజైన శనివారం క్యాంప్ నిర్వహణ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజక వర్గంలోని దివ్యాం గులు సదరం సర్టిఫికెట్ల నిమిత్తం నమోదు చేసుకున్న వారికి వివిధ నియోజక వర్గాల ఆస్పత్రు లలో స్లాట్ లు రావడంతో దివ్యాంగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చేది. ఈ విషయాల న్నింటినీ పరిగణన లోనికి తీసుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజక వర్గానికి చెందినదివ్యాంగులకు రెండు రోజుల పాటు మెగా సదరం క్యాంప్ నిర్వహణకు ఆదేశాలు ఇచ్చారన్నారు. దాదాపుగా రెండు రోజులు పాటు జరిగిన మెగా సదరం క్యాంప్ ద్వారా దాదాపు 6 వేలకు పైచిలుకు మంది దివ్యాంగులు ఈ క్యాంపులో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ మెగా క్యాంపులో పాల్గొన్న వారందరికీ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చాలా చక్కగా మెగా సదరం క్యాంప్ ను నిర్వహించడంజరిగిందన్నారు. ఈ క్యాంపు ను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన అందరినీ అభినందిస్తున్నానన్నారు.. భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు ఈ ప్రభుత్వం అండ గా ఉంటుందన్నారు. కుప్పం నియోజక వర్గ ప్రజలు ఏ మాత్రం ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ఆలోచిస్తారనన్నారు అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని శనివారం పలువురు కలిసి ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలియజేశారు. పలమనేరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది మునిరాజులు మంగళవారం నియమితులై మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి చేతుల మీదుగా నియమక పత్రం అందుకున్నారు. తనకు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా అవకాశం కల్పించి సహకరించిన స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని న్యాయవాది మునిరాజులు తన అనుచరులతో కలసి ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. తనపై ఏ నమ్మకంతో పదవిని కట్టబెట్టారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మునిరాజు పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిల్‌కు, కమిషనర్‌కు సైతం ఆయన ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రవి, సుబ్బరా మయ్య, బాబు రెడ్డి, చంద్రశేఖర్, తిప్పారెడ్డి, మునెప్ప, సురేష్, మరియు గోపి తదిత రులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఎం ఆర్ పి ఎస్ నాయకుల సన్మానం అదేవి ధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు ఎమ్మెల్యే అమర్ ను కలిసి సన్మానించారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాన్ని హర్షిస్తూ సన్మానించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఈ అంశంతో అది మరోసారి రుజువైందంటూ వారు కితాబిచ్చారు. పలమనేరు నియోజకవర్గ నాయకులు తో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

తూర్పు కనుపూరులో అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర - చిల్లకూరు: తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో, ముత్యాలమ్మ జాతర సజావుగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కు తావు లేకుండా విజయవంతంగా నిర్వహణ ఉద్దేశ్యంతో తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి శనివారం పోలేరమ్మ ఆలయం , ముత్యాలమ్మ ఆలయం, క్యూ లైన్లను, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే వేదిక, వాహనాలకు పార్కింగ్ తదితర ప్రదేశాలు పరిశీలించారు. వివిధ అంశాలపై గూడూరు డిఎస్పీ గీతా కుమారికి పలు సూచనలు చేశారు. నాయుడు పేట డిఎస్పీ చెంచు బాబు , వాకాడు సిఐ హుస్సేన్ బాషా , చిల్లకూరు ఎస్ఐ రమేష్ బాబు, ఆలయ ఉద్యోగి సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి

- సీడీపీఓ పద్మసునంద

విశాలాంధ్ర - వెదురుకుప్పం: అంగన్వాడీ కేంద్రాల్లో గర్భవతులు, బాలింతలు,చిన్న పిల్లల పోషణ,సంరక్షణ ప్రధాన ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ పద్మసునంద అన్నారు. శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయం హాలులో నిర్వహిస్తున్న శిక్షణతరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పోషణ బి పడాయి బి శిక్షణ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో అందించాల్సిన సేవలు ఖచ్చితంగా లబ్ధిదారులకు అందాలన్నారు. స్త్రీ గర్భధారణ ధరించినప్పటి నుంచి బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన సంరక్షణ గురించి ప్రత్యేకంగా 1000 ప్లాన్ గురించి వివరించారు. అలాగే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల గురించి తీసుకోవాల్సిన శ్రద్ధ,వారి సంరక్షణ గురించి అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ వయసు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లల్ని సంరక్షిం చాల్సిన విధానం గురించి వివరించారు.అనంతరం సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ నవచేతన,ఆధార్ షీలా గురించి వివరించారు.అంగన్వాడీలోని ప్రీస్కూల్ పిల్లలకి శారీరక అభివృద్ధి, భాషాభివృద్ధి,సామాజిక మేధావృద్ధి గురించి చెప్పారు. ఈకార్యక్రమంలో కార్యక్ర మంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామపక పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి చేతుల మీదుగా శనివారం పలువురు అంగన్వాడిలకు నియామక పత్రాలను అందజేశారు. ఆ మేరకు వీ.కోట మండలంలోని నారాయణనగర్ అంగన్వాడి టీచర్‌గా రాజేశ్వరి, బైరెడ్డిపల్లి మండలం ధర్మపురి అంగ న్వాడి హెల్పర్‌గా రేణుకలు నియామకమయ్యారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సిడిపిఓ అరుణశ్రీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నియామక పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, వీ.కోట మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పడదాం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: నేలపై పడే ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. వరల్డ్ వాటర్ డే సందర్భంగా శ్రీకాళహస్తి మండలం తొండమనాడులో శనివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ... ఏటా తగ్గిపోతున్న భూగర్భ జలమట్టం వృద్ధికి ఇంకుడు గుంటలే శరణ్యమన్నారు. వీటి నిర్మాణానికి చాలా తక్కువ ఖర్చు అవుతుందన్నారు. వీటిని నిర్మించి వృథా నీటిని నిల్వ చేసి ఆ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెంపొందించుకోవచ్చునని చెప్పారు. ఫారం పాండ్‌లు అనేది ఒక నిర్దిష్ట ఇంటెల్, అవుట్‌లెట్ లేఅవుట్‌తో రిజర్వాయర్ రూపంలో రూపొందించబడిన నిల్వ నిర్మాణాలని తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ , వ్యవసాయ భూమికి నీటిపారుదల, చేపల పెంపకం మొదలైన వివిధ ప్రయోజనాల కోసం నీటిని నిల్వ చేయడంలో ఇవి చురుకైన పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కామేష్ యాదవ్, ఏపీడీ ప్రేమ్ కుమార్, సాంకేతిక సహాయకుడు చలపతి, చంద్రశేఖర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ టిబి నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : మున్సిపల్ పరిధిలోని కాకా తోపు సందుగల యుపిఎస్సి మరియు కొత్తపేట పరిసర ప్రాంతాల్లో వైద్య సిబ్బంది బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేసుకుంటూ ఘనంగా ప్రపంచ టీబి వ్యాధి నివారణ దినోత్సవాన్ని నిర్వహించినట్లు వైద్య సబ్ యూనిట్ అధికారి జయశంకర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రతి ఏటా మార్చి 24వ తేదీ ప్రపంచ టీబీ వ్యాధి నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటామని అందులో భాగంగా పలమనేర్ పట్టణ ప్రజలకు టీబీ వ్యాధి దాన్ని నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించడం జరిగిం దన్నారు. వ్యాధి పట్ల ప్రజలు సామాజిక బాధ్యతగా వహించి ప్రతి ఒక్కరూ నివారణ కోసం కృషి చేయాలని కోరారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి అది పోషకాహార లోపం వలన, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్న వారికి, మురికి వాడల్లో నివసించే వారికి ఎక్కువ సోకే అవకాశం ఉందన్నారు. క్షయ వ్యాధి ఉన్నవారు తుమ్మినా నోటి , ముక్కు ద్వారా తుంపర్లు వచ్చి అవి గాలిలో సూక్ష్మ క్రిములుగా రూపాంతరం చెంది ఆరోగ్యవంతులకు వ్యాధిని వ్యాపింపజేస్తాయన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, దగ్గినప్పుడు గల్ల రావడం దానితోపాటు రక్తం పడడం, తరచుగా జ్వరం రావడం, చాతిలో నొప్పి రావడం, అకారణంగా బరువు తగ్గడం, బరువు మందగించడం కలిగిన వ్యక్తులు నిర్లక్ష్యం చేయకుండా సమీపంలో ఉన్న వైద్యశాలకు వెళ్లి గల్ల పరీక్షలు నిర్వహించుకోవాల్సి ఉంటుందన్నారు. గళ్ళ పరీక్షలు చేసినప్పుడు టీబి క్రిములు ఉన్నట్లు నిర్ధారణైనవో అటువంటి వారికి ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని వివరించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం తీసుకోవడానికి ప్రభుత్వం ద్వారా 500 రూపాయలు బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని వివరించామన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు తీసుకొని దాని నివారణ కోసం ఎంతో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో లెప్రసీ నివారణ అధికారి దయానంద్, టీబి సూపర్వైజర్ జగదీశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్, దీవ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోట్ల విలువచేసే ఆర్ అండ్ బి స్థలాన్ని కాపాడండి!

విశాలాంధ్ర - పుంగనూరు: మదనపల్లె రోడ్డులో ఉన్న ఆర్ అండ్ బి స్థలం నందు బిజెపి జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు బి నరసింహులు జిల్లా ఉపాధ్యక్షులు అయుబ్ ఖాన్ పార్టీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కొత్తిండ్ల సమీపంలో మదనపల్లె రోడ్డు హైవేకి ఆర్ అండ్ బి స్థలం ఉన్నదన్నారు ఇది సుమారు ఇప్పుడున్న మార్కెట్ వాల్యూ ప్రకారం 10 కోట్ల రూపాయలు విలువ చేసే భూమి అన్నారు కానీ కొంతమంది వ్యక్తులు ఇక్కడ బంకులు ఏర్పాటు చేసుకొని ఈ స్థలాన్ని కబ్జా చేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్న సంబంధిత అధికారులు గానీ రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్నారు భావితరాల భవిష్యత్తు కోసం ఈ స్థలం ఎంతగానో ఉపయోగపడుతుందని అంశం సమంతా అధికారులు గుర్తించాలన్నారు కాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ స్థలము వైపు చూసి దృష్టి పెట్టి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు లేని పక్షాన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఈద్గా సుందరీకరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చొరవతో పట్టణంలోని ఎంజీఎం విద్యా సంస్థలు సమీపంలో గల ఈద్గాలో శనివారం సుందరీకరణ పనులు చేపట్టారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలు ప్రార్థనలు చేసుకోవడానికి ఈ ఈద్గాను సిద్ధం చేస్తున్నారు. రంజాన్ ప్రార్థనలకు ఈద్గాను సిద్ధం చేయిస్తున్న శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి శ్రీకాళహస్తి ముస్లింలు కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా ఈ పనులను షఫీ, బషీర్, జిలానీ, కరీం, అస్మత్, చాన్ బాషా, ముజీబ్, మీర్జా, 16వార్డు మీర్జా, జహీర్, తదితరులు పర్యవేక్షించారు.

కూనాటి సురేష్ కు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గురుబ్రహ్మ అవార్డు ఇటీవల స్వీకరించిన శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కూనాటి సురేష్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరంరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కూనాటి సురేష్ కు దుశ్శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా సురేష్ విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

రుయా ఆసుపత్రి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం చిన్నచూపు

సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎన్. శివ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : శనివారం సాయంత్రం మూడు గంటలకు టీ. విజయలక్ష్మి అనే మహిళ కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకొని వెళితే బెడ్లు ఖాళీ లేవు ఒక్కొక్క బెడ్ పైన ఇద్దర్నీ పడుకోబెట్టి ట్రీట్మెంట్ చేస్తున్నారు కనీసం పేషెంట్ ని స్ట్రక్చర్ పై తీసుకువెళ్లాలన్నా తగినంత సిబ్బంది లేకపోవడం తో పేషెంటు బంధువులే సిటీ స్కానింగ్ ఎంఆర్ స్కానింగ్ లకు తీసుకు వెళ్లాల్సి వస్తోంది ఎటు వెళ్లాలను అర్థం గాక ఎక్కడ అలస్యమైతే తమ వారికి ఏమవుతుందో అనే భయంతో స్ట్రక్చర్ పై బయటకు తీసుకువస్తే గత్తు కుల రోడ్డుపై నొప్పులతో బాధపడుతున్న పేషెంట్ల ను నొప్పికి అరుస్తుంది. అసలే తమవారికి ఏమైందో తెలియక పేషెంట్ బంధువులు అటు ఇటు స్ట్రక్చర్ పై తీసుకొని పరిగెడుతున్న దృశ్యం చూసే వారికి కళ్లా నీరు పెట్టిస్తోంది. ప్రభుత్వాలు మారిన పేదలంటే పట్టని అధికారులు రాజకీయ నాయకులు మాటలు కోటలు దాటుతున్నాయి ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

మధ్యాహ్నం భోజన కార్మికుల కడుపులు కొట్టొద్దు :ఏఐటీయూసీ

విశాలాంధ్ర -తిరుపతి : వెంకటరమణారెడ్డి వేధింపులపై.. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని విద్యాశాఖ కమిషనర్ ని జిల్లా కలెక్టర్ ని జిల్లా విద్యాశాఖ అధికారిని కలవనున్న ఏఐటియుసి జిల్లా నాయకత్వం చంద్రగిరి ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి మధ్యాహ్నం భోజన కార్మికులపై ప్రవర్తిస్తున్న తీరు సరిగా లేదని మధ్యాహ్నం భోజనాన్ని ఇస్కాన్ కు ఇవ్వలేదని కక్ష కట్టి కార్మికులను అవమానకరంగా మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు లాజరస్ శ్రీనివాసులు కార్మికులతో కలిసి విద్యాశాఖ కార్యాల యంకు వెళ్లి అసిస్టెంట్ విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు లాజరస్ శ్రీనివాసులు సరస్వతీ సుజాత లతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రగిరి మండలం చంద్రగిరి ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని ఇస్కాన్ వారికి ఇచ్చేయాలని సంతకాలు పెట్టాలని మధ్యాహ్నం భోజన కార్మికులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చారు బెదిరించారు. వారు దానికి అంగీకరించకపోవడంతో వారిపై కక్ష కట్టి చాలా అవమానకర నీతిలో మాట్లాడుతున్నారు దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు ఆఫీసులోనికి రానివ్వకుండా బయట నిలబెట్టి మాట్లాడటం జరుగుతుంది. ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మధ్యాహ్నం భోజన కార్మికుల కోసం వంట ఎలా వండుతున్నారు సరుకులు ఎంత వేస్తున్నారు అన్న విషయాలను పరిశీలన చేయడం కోసం ఇద్దరు అటెండలను పూర్తిగా కేటాయించడం అంటే ఏంటో చెప్పాలని కోరుతున్నామన్నారుపి పాఠశాలలో లేనివిధంగా ఇద్దరు అటెండర్లు ను మధ్యాహ్న భోజన కార్మికుల వంటను పరిశీలన చేయడం కోసం లక్ష్మీ సరస్వతి, గీతాని కేటాయించారు అంటే వారి మీద ఎంత కక్ష కట్టి వ్యవహరిస్తున్నారో అర్థం అవుతుందని ఇస్కాన్ భోజనం వారితో ప్రధానోపాధ్యాయులు ఒక అగ్రిమెంట్ను వచ్చారని ఆ అగ్రిమెంట్ ఏంటో బయట పెట్టాలని అందుకోసం కార్మికులపై వేధింపులు మానుకోవాలి. ప్రతిదీ ఫోటోలు తీయడం వీడియోలు తీయడం. కార్మికులను చులకనగా మాట్లాడడం హేళన చేయడం ఏంటని మధ్యాహ్న భోజన కార్మికులను మీ ఇంట్లో పనివారు కాదని. వారిని కూడా గౌరవంగా చూడవలసిన బాధ్యత మీపై ఉందని బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తే తగిన విధం గా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అని లేనిపక్షంలో (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాఠశాల వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వస్తుంది అని తెలియజేస్తున్నామన్నారు. మార్చి 31న సోమవారం రోజు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా విద్యాశాఖ అధికారి,జిల్లా కలెక్టర్ ని కలిసి ఈ సమస్యను వివరిస్తామని ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరుతామని అలాగే స్థానిక శాసనసభ్యుల సహకారంతో ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని ఈ విషయాలన్నింటిపై విద్యాశాఖ మంత్రి లోకేష్ ని విద్యాశాఖ కమిషనర్ గారిని కలిసి వివరిస్తామని కరపత్రాలు ముద్రించి జిల్లా

అంగన్వాడీలకు ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పోషన్ బి బడాయి బి శిక్షణ ట్రైనింగ్ కార్యక్రమం అంగనవాడి కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని సిడిపిఓ పద్మ సునందన తెలిపారు. ఈ అంగన్వాడి కార్యకర్తలు సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని కార్యకర్తలు తెలియజేశారు. ఈ మూడు రోజులు నాణ్యమైన భోజనం టి స్నాక్స్ సిడిపిఓ ఆధ్వర్యంలో అందించారు. సెక్టర్లు జరిగిన కార్యక్రమాలను అంగన్వాడి కేంద్రాలలో అమలు చేయాలని సిడిపిఓ పద్మ సునందన పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు 450 రూపాయలు చొప్పున రవాణా ఖర్చులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శామినా, ఇందిరా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కళాకారుడు సుబ్రహ్మణ్యం మృతి

విశాలాంధ్ర - పుత్తూరు: నారాయణ వనం మండలం పాలమంగళం ఉత్తరం గ్రామ పంచాయతీకి చెందిన కళాకారుడు సుబ్రహ్మణ్యం బృందం అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి సిమ్స్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులందరూ కన్నీరు మున్నేరుగా చెందుతూ పాత నాటి కళాకారు బృందం ఎన్నో పాటలు రచించి కళాకారు బృందానికి ఓ పెద్దాయన పెద్ద దిక్కు ఎన్నో విధాలుగా ఉత్సాహపరుస్తూ నిత్యం ప్రజలు సేవలో పాల్గొంటూ కొన్ని సంవత్సరాలుగా కళాకారు బృందాన్ని ఉత్సాహపరుస్తూ ఆయన ఆదర్శంగా నిలుస్తున్న సుబ్రహ్మణ్యం మృతి పట్ల పలువురు సంతాపన తెలియజేస్తూ కళాకారుడు బృందం నాయకుడు నాగేంద రావు ఆయన మాట్లాడుతూ ఆయన లేని లోటు మా కళాకారుల బృందానికి తీరని లోటని స్మరిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కళాకారు బృందం ఆ కుటుంబాన్ని పరామర్శించి కొంత వరకు ఆదుకుంటామని తెలిపారు

పరిసరాల శుభ్రత పై దృష్టి సారించండి

విశాలాంధ్ర-వెదురుకుప్పం:గ్రామాల్లో పరిసరాల శుభ్రత,తాగునీరు సమస్యల పై దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు.శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ల తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యపనుల వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా తాగునీరు సమస్య తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్నులు వసూలు పూర్తి చేయాలని అన్నారు.అనంతరం కొమరగుంట బృందావనం ను సందర్శించారు.గ్రామాల్లో సేకరించిన చెత్త నుంచి సంపద సృష్టించాలని అన్నారు.పచ్చికాపల్లం గ్రామ సచివాలయంలో రికార్డులు తనిఖీ చేశారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి పురుషోత్తం, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

30 రోజులలో తెలుగు భాషను

చదవడం చాలెంజ్ కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాల సంజయ్ గాంధీ కాలనీ శనివారం తేదీన 30 రోజులలో తెలుగు భాషను చదవడం చాలెంజ్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది తదుపరి 22వతేదీన ముగింపు కార్యక్రమంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ కడప శ్యామ్యూల్ గారు, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ , తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిబాలాజీ , మరియు తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారిభాస్కర్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ నాయుడు కార్యక్రమ నిర్వాహకులు .భాస్కర్ రాజు పాల్గొని ప్రాథమిక తరగతుల విద్యార్థులచే పదవ తరగతి తెలుగు పాఠ్యపుస్తకం చదివించడం జరిగినది.

వీరాభిమాని మూర్తి యాదవ్‌ను ఫోన్‌లో పరామర్శించిన నందమూరి బాలకృష్ణ

విశాలాంధ్ర-కుప్పం: సోడిగానిపల్లి పంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ గుడిపల్లి మండల ఉపాధ్యక్షులు, బాలకృష్ణ వీరాభిమాని మూర్తి యాదవ్ ఒకటిన్నర నెల క్రితం దురదృష్టవశాత్తు యాక్సిడెంట్ కావడం తో మెరుగైన చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకొంటున్నారు. ఈ సందర్భంగా తన అభిమాన హీరో బాలకృష్ణ ఫోన్లో ఆయన్ని పలకరించి పరామర్శించారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ అన్ని విధాలా అండగా వుంటానని మూర్తి యాదవ్ కి హామీ ఇచ్చారు. మూర్తి యాదవ్ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అందుకు కృతజ్ఞతగా మూర్తి యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు.

'అంజి గాడే దోస్త్'

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో శనివారం సంత కావడంతో భిక్షాటన కోసం వచ్చిన ఒక బిక్షగాడు తనకు తోడు నీడ ఎవరూ లేరని ఆంజ ఆనే కోతి మాత్రమే తనకు తోడుగా ఉందని తెలియజేశాడు. శాంతిపురం మండలం కరిమాకులపల్లి కి చెందిన గోవిందప్ప 50 శనివారం బిక్షాటన కోసం మండల కేంద్రానికి వచ్చాడు. అతనికి కుడికాలు కుడి చేయి పనిచేయదు, ఇతను వికలాంగుడు తనకు ఎవరు దిక్కు లేదని తమ గ్రామంలో కూడా ఎటువంటి ప్రభుత్వ పథకాల నుండి లబ్ధి పొందడం లేదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశాడు. అతను ఇబ్బంది పడుతున్న భిక్షాటన ద్వారా వచ్చే డబ్బులను తనతో పాటు ఉన్న అంజి అనే కోతికి తనకు భోజనానికి సరిపోతే చాలని ఆయన తెలియజేశాడు ఇటువంటి వికలాంగులకు ప్రభుత్వ పథకాలలో వికలాంగుల కోట కింద వచ్చే పెన్షన్ మంజూరు చేయాలని, అతను ఈ సందర్భంగా విన్నవించుకున్నాడు.

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చిల్లకూరు: తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఆలయ పూజారులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదిక సంఖ్యలో భక్తులు ముత్యాలమ్మ అమ్మవారికి మొక్కుబడులు చెల్లించి, దర్శించుకొని తీర్ధప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ సూచనలతో ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.

ప్రతి విద్యార్థి రేపటి భావి పౌరులు

-ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-గంగవరం: నియోజకవర్గం గంగవరం మండలంలోని మదర్ థెరిస్సా విద్యా సంస్థల 24వ వార్షికోత్సవ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు శ్రీ. ఎన్. అమరనాథ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనకు అపూర్వ స్వాగతం తెలియజేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో పాటు గంగవరం మండల టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి అమలులోకి రానున్న

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: మార్చి 25 మరియు మార్చి 30వ తారీఖుల్లో శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం సోమవారం అనగా మార్చి 24వ తారీఖు నుండి అమలులోకి రానుంది. ఇందులో భాగంగా ఆదివారం నాడు సిఫార్సు లేఖలు స్వీకరించడం జరుగుతుంది. అయితే ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా ఈనెల 30వ తారీఖున శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 25వ తారీఖున మంగళవారం నాడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనున్న నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబడ్డాయి. ఈ కారణంగా మార్చి 25వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనం కొరకు మార్చి 24వ తారీఖున ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని భక్తుల స్పష్టత కొరకు మరోసారి తెలియజేయడమైనది.అదేవిధంగా ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఆంధ్ర ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు (ఆదివారం దర్శనం కొరకు) స్వీకరించబడతాయని కూడా టీటీడీ గతంలోనే స్పష్టం చేసింది. అయితే మార్చి 30వ తారీఖున ఆదివారంనాడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ కారణంగా మార్చి 29వ తారీఖున శనివారం నాడు ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని మరోసారి టీటీడీ స్పష్టం చేస్తోంది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టిటిడికి సహకరించవలసిందిగా కోరడమైనది.

జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారిచే సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెస్పిరేషన్) ట్రైనింగ్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-తిరుపతి : సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు తిరుపతి టిపివియం హై స్కూల్ (విష్ణు నివాసం దగ్గర) నందు జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారిచే సి పి ఆర్ (కార్డియో పల్మనరీ రెస్పిరేషన్) ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలాజీ నర్సింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వైద్యులతో పాటు ప్రతి మెడికల్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఈ మధ్యకాలంలో జిల్లాలో అవగాహన కల్పించడానికి ప్రతి హొటల్ నందు మరియు అలాగే పోలీస్ వ్యవస్థ లాంటి రెస్క టీమ్స్ కి అవగాహన మరియు ట్రైనింగ్ ప్రోగ్రాములు ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ప్రతి పౌరునికి విద్యార్థిని విద్యార్థులకు కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దానిలో భాగంగా జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారు స్కూల్స్ నందు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ప్రోగ్రాం అయినటువంటి చేసి ఎస్ రత్న శేఖర్ మాట్లాడుతూ సడన్గా ఎవరైనా కుప్పకూలినప్పుడు అపస్మానిక స్థితిలో చికిత్స అందించడం ఏమాత్రం ఆలస్యమైనా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి ఇలాంటి పరిస్థితుల్లో గుండెపోటు బాధితుల ను కాపాడేందుకు ఉన్న తక్షణమార్గం సిపిఆర్ ఈ అత్యవసర చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బి మధుసూదన్ రెడ్డి , జెసి గుణశేఖర్, ఆనంద్ హెడ్మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

వీధి విక్రయిదాలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- ఏఐటియుసి డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కు ఏఐటియుసి అనుబంధం వీధివిక్రయ దారుల పుత్తూరు పట్టణ అధ్యక్షులు నజీర్ అధ్యక్ష తన కమిషనర్ కు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమానికి ఏఐట యూసీ జిల్లా నాయకులు మహేష్ నజీర్ మాట్లాడుతూ వీధి విక్రయిదాలకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వీధి వ్యాపారస్తులకు వ్యాపారం చేయుటకు స్థలాలు కేటాయించాలని గెజిట్ లోబడే రుసుము వసూలు చేయాలనిచేయాలని కోరారు నిత్యం పేపర్ ఉన్నా లేకపోయినా పనులు చెల్లిస్తున్నామని బయటి నుంచి హెూల్ సేల్స్ గా వచ్చి చేసుకుంటున్నారని వ్యాపారమే వృత్తిగా నమ్ముకుని రోజు జీవన సాగిస్తున్న మాకు రక్షణ కల్పించి స్థలాలు కేటాయించి గుర్తింపు కార్డులు ప్రభుత్వం ద్వారా లోన్లు సచ్చిదార మంజూరు చేయించాలని విధి వ్యాపారస్తులందరికీ ఇంటి స్థలంలో కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ వ్యాపారల సంఘం గౌరవ అధ్యక్షులు వేలు కార్యదర్శి నవీన్ కోశాధికారి హేమ భాస్కర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్లకు ముగిసిన ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పోషన్ బి బడాయి బి శిక్షణ ట్రైనింగ్ కార్యక్రమం అంగనవాడి కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమారి తెలిపారు. ఈ అంగన్వాడి కార్యకర్తలు సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని కార్యకర్తలు తెలియజేశారు. ఈ మూడు రోజులు నాణ్యమైన భోజనం టి స్నాక్స్ సిడిపిఓ ఆధ్వర్యంలో అందించారు. సెక్షన్లు జరిగిన కార్యక్రమాలను అంగన్వాడి కేంద్రాలలో అమలు చేయాలని సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమారి పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు 450 రూపాయలు చొప్పున రవాణా ఖర్చులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ శ్యామ్ సుగుణ కుమారి పర్యవేక్షకులు తొయజాక్షి, పుష్ప, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్లో తెలుగు తప్పనిసరిగా కొనసాగించాలి

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యలో తెలుగు తప్పనిసరి సబ్జెక్టుగా కొనసాగించాలని ఇంటర్మీడియట్ మూల్యాంకనం తిరుపతి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి జీవి ప్రభాకర్ రెడ్డి గారికి తిరుపతి జిల్లా తెలుగు అధ్యాపకులు వినతి పత్రం అందించారు. ఇంటర్మీడియట్ విద్యాసంస్కరణల్లో భాగంగా తప్పనిసరిగా ఉన్న ద్వితీయ భాష తెలుగును ఐచ్ఛిక సబ్జెక్టు (24 ఆప్షనల్) గా మార్పు చేయడం వల్ల భవిష్యత్తులో తెలుగు భాష మనుగడ ప్రశ్నార్థకమవుతుందని తెలుగు అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. భాషా, సాహిత్యాలు ఒక జాతి సంపద. మానవీయ విలువలను పెంపొందించి, మెరుగైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందన్నారు . తెలుగు ప్రజల ఆత్మగౌరవం తెలుగు భాష అని నందమూరి తారక రామారావు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం మాతృభాషల అభివృద్ధి ఆవశ్యకతను చాటిచెబుతున్నారన్నారు. వినతి పత్రం స్వీకరించిన ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి జీవి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ వినతి పత్రాన్ని పై అధికారులకు పంపుతానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోరాడ దుర్గారావు డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, డాక్టర్ నాదెండ్ల మీరా సాహెబ్, డాక్టర్ జయమ్మ వెంకట్రావు, రేణుక, శిరీష, ఉమా, రమాదేవి, మునీంద్ర, వాణి, నాగేశ్వరరావు, గంగాధర్, ఈశ్వర్ మోహన్, శశికళ మొదలైన అధ్యాపకులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడి పెండింగ్ పనుల పూర్తికి టిటిడి అదనపు నిధులు : బోర్డ్ ఛైర్మన్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి : తాతయ్యగుంట గంగమ్మ గుడి పునర్నిర్మాణ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తామని టిటిడి బోర్డ్ ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. ఆలయ ఆవరణలో జరుగుతున్న పెండింగ్ పనులను వారు శనివారం ఉదయం పరిశీలించారు. పెండింగ్ పనుల వివరాలను ఈఓ జయకుమార్, ఆలయ, టిటిడి ఇంజినీరింగ్ అధికారులు ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు వివరించారు. రెండు నెలల కిందట టిటిడి ఛైర్మన్ ను కలిసి గంగమ్మ గుడి ఆలయంలో పెండింగ్ పనుల పూర్తికి మూడు కోట్లా తొంభై లక్షుల నిధులు కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆలయంలో పెండింగ్ లో ఉన్న పోటు, ఆలయ ప్రాకారం పనులు, ముఖమండపం, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు కావాలని కోరినట్లు ఆయన చెప్పారు. దీంతో ఛైర్మన్ బిఆర్ నాయుడు గంగమ్మ ఆలయాన్ని సందర్శించి పనులను పరిశీలించడంతో పాటు అమ్మవారిని దర్శించుకున్నారని ఆయన చెప్పారు. గంగజాతరను తిరుపతి వాసులు ఎంతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారని ఆయన చెబుతూ గత ప్రభుత్వ పాలనలో ఇష్టారీతిన నిర్వహించారని ఆయన విమర్శించారు. గంగమ్మ ఆలయ పెండింగ్ పనుల పూర్తికి ప్రతిపాదనలు అందాయని వీటిపై ఈ నెల 24వ తేదీ బోర్డు మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డ్ ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో 3.75 కోట్లు ఆలయ అభివృద్ధికి ఇచ్చినట్లు ఆయన చెప్పారు. గంగజాతరను ఎంతో భక్తి భావంతో స్థానికులు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయ పనులు వేగవంతమైయ్యాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్వాప్ ఛైర్మన్ రవి నాయుడు, యాదవ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పోరేటర్లు ఎస్కే బాబు,నరసింహా ఆచ్చారి, నరేంద్ర, సికే రేవతి, కల్పనా యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, పులిగోరు మురళీ, మహేష్ యాదవ్, భరణి యాదవ్, హేమంత కుమార్ యాదవ్, దొడ్డరెడ్డి రామకృష్ణా రెడ్డి, దొడ్డరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, సుధా, బాబ్జీ, సుభాషిణి, జిమ్ మురళీ, ఆముదాల వెంక టేష్, ఆకేపాటి సుభాషిణి, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ , పొనగంటి భాస్కర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థిక అక్షరాస్యత పాటించాలి

చిత్తూరు డిఆర్డిఏ పిడి

విశాలాంధ్ర -చిత్తూరు : స్వయం సహాయక సంఘాలలోని మహి ళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని చిత్తూరు డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి తెలిపారు. శనివారం చిత్తూరు కలెక్టరేట్ లోని డి ఆర్ డి ఎ సమావేశపు మందిరం లో స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై కమ్యూనిటీ రిసోర్ట్ పర్సన్ లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన డీఆర్డీఏ పీడీ మాట్లాడుతూ సంఘాల సభ్యుల ఆర్థిక అక్షరాస్యత సాధించడానికి కృషి చేయాలన్నారు. సంఘం అందులోనే సభ్యులకు ఆర్థిక ప్రణాళిక పొదుపు, ఆవశ్యకత ఖర్చులు చేయడం పరిపక్వ రుణాలు పొందడం డిజిటల్ లావాదేవీలు సామాజిక భద్రత ఇన్సూరెన్స్ పై అవగాహన ఉండాలన్నారు. అలాగే సంఘ సభ్యులు డిజిటల్ ఆర్థిక లావాదేవీల పై సంపూర్ణ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు. సంఘాల మహిళలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. సంఘాల ఆర్థిక లావాదేవీ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక ఆర్థిక లావాదేవీకి సంబంధించి సంపూర్ణ వివరాలను సంఘ సభ్యులు తెలుసుకోవాలన్నారు. ఆర్థిక లావాదేవీలు సంబంధించి వివరాలన్నీ విధిగా బుక్కులో పొందుపరచాలని , అప్పుడే ఆ సంఘం అన్ని విధాలు గా అభివృద్ధిని సాధిస్తుందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలోని మైక్రో ఫైనాన్స్ సంస్థలను నియంత్రించి సంఘ సభ్యులకు రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హరీష్ కుమార్, డీపీఎంలు రవికుమార్, మధుసూదన్, సుబ్బారెడ్డి, బ్యాంకింగ్ యాంకర్ పర్సన్ హరికృష్ణ రెడ్డి , జిల్లా సమా ఖ్య అధ్యక్షురాలు ప్రమీళ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ-కొబెల్కో పరిశ్రమ

విశాలాంధ్ర- సత్యవేడు: నిర్మాణ పరికరాల తయారీ దిగ్గజ కంపెనీ కోబెల్కో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా దాని అత్యాధునిక శ్రీసిటీ ప్లాంట్లో 20,000వ ఎస్.కె 220 ఎక్స్కవేటర్ ఉత్పత్తితో ఒక ప్రధాన మైలురాయిని అధిగమిం చింది.దీనిని పురస్కరించుకొని శు క్రవారం సాయంత్రం కంపెనీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ అద్భుత విజయం పట్ల కెసిఈఐకి ఆయన అభినందనలు తెలిపారు. కెసి ఈఐ వృద్ధి శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ మరియు ఆంధ్రప్ర దేశ్ పెట్టుబడి అనుకూల విధానాలు,వ్యాపార సౌలభ్యాన్ని ప్రతిబింబి స్తుందని అన్నారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కెసిఈఐ సేల్స్,మార్కెటింగ్ డైరెక్టర్,డివిజన్ హెడ్ మోసెస్ సమక్షంలో కెసిఈఐ ఎండీ,సీఈఓ టకేమిచి హిరకావా లాంఛనంగా 20,000వ ఎక్స్కవేటర్ను విడుదల చేసి,దానిని తమ ప్రధాన కస్టమర్ కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్స్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డికి అందజేశారు.ఈ మైలురాయి కెసిఈఐ వేగవంతమైన వృద్ధిని మరియు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సేవలందించడంలో సంస్థ నిబద్ధతను సూచిస్తుందన్నారు.తమ బృందం కృషిని ప్రశంసించిన ఆయన, నాణ్యత, ఆవిష్కరణలు, కస్టమర్ సంతృప్తి పట్ల కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటించాడు. కెసిఈఐ ప్రారంభమైనప్పటి నుండి తన అమూల్యమైన సహకారం, మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నారంటూ శ్రీసిటీ ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు.కెసిఈఐ బృందాన్నిఅభినందించిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ మైలురాయి వారి తయారీ నైపుణ్యానికి,శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు నిదర్శనమని పేర్కొన్నారు. శ్రీసిటీ మొదటి జపనీస్ పెట్టుబడిదారు కెసిఈఐ అని గుర్తుచేసుకుంటూ,దాని వేగవంతమైన విస్తరణతో పాటు ఆటోమోటివ్ మరియు ఇంజినీరింగ్ తయారీలో శ్రీసిటీ ఎదుగుదలను ప్రస్తావించారు.కెసిఈఐ ఫ్యాక్టరీ హెడ్, వైస్ ప్రెసిడెంట్ తోషియుకి తట్సుగామి ప్లాంట్ ఉత్పత్తుల శ్రేణిని వివరి స్తూ,మార్కెట్ డిమాండ్ లకు అనుగుణంగా మరిన్ని నూతన శ్రేణిలను పరిచయం చేయడానికి కెసిఈఐ కట్టుబడి ఉందన్నారు. అధునాతన హైడ్రాలిక్ ఎక్స్కవేటర్లు హైవేలు,మెట్రో రైలు, పట్టణాభి వృద్ధి వంటి ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో వినియోగిస్తున్నారు.ఇంధన సామర్థ్యం,మన్నిక కలిగిన కోబెల్కో యంత్రాలు నిర్మాణం,మైనింగ్ రంగాల్లో విస్తృతంగా వినియోగంలో వుంది.ఎగుమతుల్లోనూ కీలక పాత్ర పోషిస్తోంది.

వరల్డ్ వాటర్ డే!

- వాటర్ బ్రోచర్ ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : వరల్డ్ వాటర్ డే సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ చేతుల మీదుగా కలెక్టరేట్ నందు వాటర్ బ్రోచర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేచురల్ మిన రల్ డ్రింకింగ్ వాటర్ (ఎటువంటి కెమికల్, మినరల్స్ కలపకుండా) అందరికి అందుబాటులో ఉండాలని, ప్రజలు ఆరోగ్యకరమైన నీటిని త్రాగాలని తెలిపారు. అదే విదంగా ఐఐటి తిరుపతి ప్రొఫెసర్, సిడిఐ వాటర్ను కనుగొన్న సైంటిస్ట్ డా. షిహాబుద్దీన్ ని అభినందించారు. అనంతరం ఎంఈపిఎంఏ పిడి, డిఆర్డిఏ పిడికి, సిడిఐ వాటర్ యూనిట్లు పెట్టి మహిళలకు ఉపాధి కల్పించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లౌడ్ టీమ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ రాజేంద్రనాథ్ రెడ్డి, ప్రసాద్, ఎన్జిఈఎన్, ఐఐటి ఇంకుబ్యేషన్ కంపెనీ రమేష్, అర్జున్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5.25 కోట్ల వైద్య పరికరాలకు ఒప్పందం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ చొరవతో గుర్గాన్ లో ఉన్న రెక్ ఫౌండేషన్ ద్వారా ఎస్వీఆర్ఆర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, తిరుపతి హస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ, పేద రోగుల వైద్య సదుపాయాల నిమిత్తం సుమారు రూ.5.25 కోట్ల విలువైన పరికరాలు కొనుగోలు చేయుటకు సమ్మతించారు. దాని నిమిత్తం ఒప్పదం కుదుర్చుకోవడానికి విజయవాడ ప్రాంతీయ విభాగంలోని అధికారులు విజయవాడ రాయ్ చీఫ్ ప్రోగ్రాం మేనేజర్ సంజయ్ కుమార్, ఆర్ఇసి రీజనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ సింగ్, మర్యాద పూర్వకంగా తిరుపతి కలెక్టర్ సమక్షంలో ఎస్వీఆర్ఆర్. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, తిరుపతి పర్యవేక్షణాధికారి డా.జి.రవిప్రభు మార్చి 22న ఒప్పదం కుదుర్చుకోవడం జరిగినది. దీని ప్రకారము ఆరు నెలల వ్యవధిలో ఈ విలువైన ఆసుపత్రి పరికరాలను సమకూర్చడానికి ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డా.జి.రవిప్రభు ఎస్వీఆర్ఆర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, తిరుపతి వైద్య, ఇతర సిబ్బంది తరపున తిరుపతి జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

తిరుచ్చి వాహనంపై ఊరేగిన కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర - చంద్రగిరి: శనివారము శ్రీనివాసమంగా పురంలోని శ్రీ కళ్యాణ వేంకటే శ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి కి మొక్కులు చెల్లించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. టెంపుల్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ పి. వరలక్ష్మి, ఏ ఈ ఓ యమ్ గోపీనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ ఈ రాజ కుమార్, టెంపుల్ ఇనస్పెక్టర్ ద్వారక ముని కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ఆర్జితం ఇనస్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్,అర్చకులు రాజశేఖర్ స్వామీ, శ్రీ రవి చంద్రన్, అధ్యాపక, ఘనాపాటి తిరువెంగాడం స్వామీ పరిచారిక పి టి ఉదయ్ తేజ స్వామీ పరిచారిక టెంపుల్ ప్రసాదాల ఇన్స్పెక్టర్ ఎస్ హరిబాబు జమేదర్ టి శివ ప్రసాద్ మరియు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
ఆఫీస్ క్లర్క్ కావలెను
విశాలాంధ్ర దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు ఆఫీస్ క్లర్క్ కావలెను.
- కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి, MS OFFICE, EXCEL తప్పని సరి
- డిగ్రీ పాసై ఉండాలి
- అడ్వర్టైజ్మెంట్, సర్క్యులేషన్ విభాగాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఎడిషన్ మేనేజర్, విశాలాంధ్ర - తిరుపతి: 9490952129